సాక్షి
తిరుపతి
బుధవారం । 1 । జనవరి । 2025



కొత్త సంవత్సరంలో.. సరికొత్త ఆశలు మనసును మెలిపెడుతున్నాయి. నూతన సంవత్సరంలో ఏదో ఒకటి సాధించాలని పరితపిస్తున్నాయి. తమ జీవితాల్లో మార్పు రావాలని కఠోర నిర్ణయాలు తీసుకునేలా ఉసిగొల్పుతున్నాయి. లక్ష్య ఛేదనకు తొలిరోజు నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకునేలా మనసును ఉత్తేజపరుస్తున్నాయి. అదే సంకల్పంతో జిల్లాలోని యువత 2025కు హ్యాపీ న్యూఇయర్ అంటూ తమ ఆశల పల్లకీకి ఘన స్వాగతం చెబుతున్నారు. పోటీ ప్రపంచాన్ని దీటుగా ఎదుర్కొని, ఉన్నత ఉద్యోగాల సాధనే ధ్యేయమని, కొత్త ఏడాది తమ జీవితాల్లో మార్పు తెస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. దేశీయ, విదేశీయ సంస్థలతో ఒప్పందాలు, నూతన పరిశోధనలతో విద్యారంగాన్ని పరుగులు పెట్టిస్తామని వర్సిటీ అధికారులు చెబుతున్నారు. గ్రామీణాభివృద్ధికి, వ్యవసాయరంగానికి భరోసా కల్పించి రైతును రాజుగా మార్చేందుకు నూతన ఏడాదిలో ప్రభుత్వం అడుగులు వేయాలని గ్రామీణులు కోరుకుంటున్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు అభివృద్ధి మంత్రాన్ని జపిస్తూ, నవ సంకల్పంతో ముందడుగు వేసి ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని సాధారణ ప్రజలు, నిపుణులు, మేధావులు కోరుతున్నారు. – తిరుపతి సిటీ

నవ తరంగాలు!

కొత్తసంకల్పమస్తు !

- దృఢ నిశ్చయంతో నూతన ఏడాదిలోకి అడుగు
- జీవితాల్లో వెలుగులు నింపేలా 2025కు ఘన స్వాగతం
- ఉన్నత లక్ష్యాలను ఛేదిస్తామంటున్న యువత
- బతుకులు మారాలన్న ఆశతో నిరుద్యోగులు
- విద్యా, వైద్య రంగాల్లో మార్పులు తథ్యమంటున్న అధికారులు
- ప్రజాప్రతినిధులు అభివృద్ధి మంత్రం జపించాలంటున్న జిల్లా ప్రజానీకం

డాక్టర్ కావాలన్నదే లక్ష్యం



2025 నూతన ఏడాదిలో ఎంబీబీఎస్ సీటు సాధించాలన్నదే లక్ష్యం. గత ఏడాది ఇంటర్ పూర్తిచేశాను. నీట్ పరీక్షలో మంచి ర్యాంక్ సాధించాలనే పట్టుదలతో ప్రముఖ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ తీసుకుంటున్నా. గత ఏడాది కొద్ది మార్కుల తేడాతో సీటు కోల్పోయాను. సరికొత్త ప్రణాళికతో రోజుకు 10 గంటలు చదువుతున్నాను.
– పద్మశ్రీ, ఇంటర్ విద్యార్థిని, తిరుపతి రూరల్

సివిల్స్ సాధిస్తా!



బీఎస్సీ పూర్తి చేశాను. కఠోర శ్రమే ఆయుధంగా 2025లో సివిల్స్ పరీక్ష నెగ్గి ఐఏఎస్ సాధించాలనే కృతనిశ్చయంతో ఉన్నా. తల్లిదండ్రుల సహకారంతో నూతన ఏడాదిలో అనుకున్న లక్ష్యాన్ని ఛేదించి కలను నిజం చేసుకుంటా. చదువు తప్ప వేరే విషయాలపై దృష్టి పెట్టడం లేదు. జీవితాన్ని మలుపు తిప్పే ఏడాదిగా 2025 గుర్తుండి పోయేలా కష్టపడుతా.
– శ్వేత ప్రసన్న, విద్యార్థిని, తిరుపతి

బతుకు మారాలనే ఆశతో..



నిరుద్యోగులకు 2024 నిరుత్సాహాన్ని నింపింది. సీఎం తొలి సంతకం మెగా డీఎస్సీపైన చేసినా అమలుకు నోచుకోలేదు. నూతన ఏడాదిలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తారన్న ఆశతో ఉన్నాం. ప్రభుత్వ ఉపాధ్యాయుడు కావాలన్న కోరిక 2025లో తీరుతుందని ఆశతో శ్రమిస్తున్నా.
–శివకుమార్, డీఎస్సీ అభ్యర్థి, శ్రీకాళహస్తి

జాతీయ స్థాయిలో రాణిస్తా



క్రికెట్ అంటే ప్రాణం. పేరొందిన శిక్షణసంస్థల్లో ట్రైనింగ్ తీసుకుంటున్నా. ప్రస్తుతం తిరుపతిలోని ప్రముఖ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నా. 2023లో గోవాలో జరిగిన అండర్–14 రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపికయ్యా. ప్రస్తుతం అండర్–16 రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌కు స్టాండ్‌బైగా ఎంపికయ్యాను. నూతన ఏడాదిలో జాతీయ జట్టులో చోటు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నా. – ముచ్చేలి హర్షవర్ధన్‌రెడ్డి, క్రీడాకారుడు, చంద్రగిరి నియోజకవర్గం

మహిళా సాధికారతే ధ్యేయం



మహిళా సాధికారతే లక్ష్యంగా వర్సిటీ పనిచేస్తోంది. వర్సిటీకి జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉంది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో వర్సిటీకి అందిన ఉషా పథకం కింద మంజూరైన రూ.100కోట్ల నిధులతో వర్సిటీని మరింత అభివృద్ధి చేస్తున్నాం. ఉపాధి, ఉద్యోగ కల్పన లక్ష్యంగా నాణ్యమైన విద్య బోధనతో ముందంజలో ఉన్నాం. కొత్త ఏడాదిలో నూతన ఆవిష్కరణలు, పరిశోధన ప్రాజెక్టులపై దృష్టి సారించాం.
–ప్రొఫెసర్ వీ.ఉమ, వీసీ, పద్మావతి మహిళా వర్సిటీ

న్యూఇయర్ సందడి



తిరుమల ఆలయం ముందు భక్తుల నూతన సంవత్సర సందడి



తిరుపతిలో కేక్ కట్ చేస్తున్న విద్యార్థినులు

తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని యువకులు సందడి చేశారు. 2024కు వీడ్కోలు పలుకుతూ 2025 నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. మంగళవారం అర్ధరాత్రి సరిగ్గా 12 గంటలకు కేక్‌లు కట్ చేసి, టపాకాయలు కాల్చి సంబరాల్లో మునిగితేలారు. వీధుల్లో స్వీట్లు పంచుతూ వచ్చి పోయేవారికి హ్యాపీ న్యూఇయర్ శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుపతి, శ్రీకాళహస్తి, వెంకటగిరి, గూడూరు, సూళ్లూరుపేట, చంద్రగిరి నియోజకవర్గాల్లో పూల బొకేలు, స్వీట్ స్టాల్స్, బేకరీల్లో సందడి కనిపించింది. పలు హోటల్స్‌తో పాటు విద్యాసంస్థల్లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కొన్ని హోటల్స్, రెస్టారెంట్స్‌లో కొత్త సంవత్సరం సందర్భంగా ప్రత్యేకంగా డీజే, సంప్రదాయ నృత్యాలతో యువతీ యువకులు కేరింతలు కొట్టారు. జబర్దస్త్ నటుల హాస్య సన్నివేశాలతో పాటు గాయనీ గాయకుల యుగళ గీతాలతో అలరించారు. – తిరుపతి కల్చరల్



హోటల్ రమీ గెస్ట్‌లైన్‌లో మహిళల నృత్యం

ఆలయాలకు ప్రత్యేక బస్సులు



జగదీష్, జిల్లా ప్రజారవాణా అధికారి

తిరుపతి అర్బన్: నూతన సంవత్సరం నేపథ్యంలో తిరుపతి సెంట్రల్ బస్టాండ్ నుంచి పలు ఆలయాలకు సాధారణ బస్సులతోపాటు అదనపు సర్వీసులను ఏర్పాటు చేస్తున్నట్టు డీపీటీఓ జగదీష్ వెల్లడించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తిరుపతి నుంచి కాణిపాకానికి 8 సర్వీసులు, తిరుపతి నుంచి అప్పలాయగుంటకు 4, తిరుపతి నుంచి శ్రీకాళహస్తికి 6 సర్వీసులు అదనంగా నడుపుతున్నట్లు పేర్కొన్నారు. సంక్రాంతికి 200 సర్వీసులను అదనంగా ఏర్పాటు చేస్తామన్నారు. జనవరి 10 నుంచి 20వ తేదీ వరకు తిరుపతి నుంచి హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, చెన్నై వంటి నగరాలతోపాటు గ్రామీణ ప్రాంతాలకు సైతం అదనపు సర్వీసులను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు పేర్కొన్నారు.



అక్రిడిటేషన్ల గడువు పొడిగింపు

తిరుపతి అర్బన్: జిల్లాలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు డిసెంబర్ 31తో ముగియడంతో మరో రెండు నెలలు పొడిగించినట్టు కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28 వరకు కాలపరిమితి పెంచనున్నట్లు ఆయన వెల్లడించారు. ఆ మేరకు మీడియా సంస్థల యాజమాన్యం తమ సంస్థలో పనిచేస్తున్న జర్నలిస్టుల వివరాలను జిల్లా సమాచార పౌర సంబంధాలశాఖ అధికారికి అప్పగించాలని కోరారు.









చాంపియన్లుగా నిలవడం గర్వకారణం


చాంపియన్‌గా నిలిచిన విద్యార్థులకు ట్రోఫీని అందజేసి అభినందిస్తున్న వీసీ, రిజిస్ట్రార్

తిరుపతి సిటీ: చెన్నై ఎస్ఆర్ఎమ్ వర్సిటీ వేదికగా మూడు రోజులుగా జరిగిన సౌత్‌జోన్ అంతర్‌వర్సిటీ సాంస్కృతిక పోటీలలో ఎస్వీయూ విద్యార్థులు సాధించిన విజయాలతో వర్సిటీ గర్వపడుతోందని వీసీ సీహెచ్ అప్పారావు కొనియాడారు. మంగళవారం వర్సిటీ వీసీ చాంబర్‌లో ఆయన రిజిస్ట్రార్ భూపతినాయుడుతో కలసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ వర్సిటీ కళాకారుల బృందం 11 అంశాలలో పతకాలు సాధించిందని, విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగస్వామ్యులు కావడం అభినందనీయమన్నారు. సౌత్‌జోన్ పోటీలలో ఫైనార్ట్స్ విభాగంలో ప్రతిభ చూపిన ఓవరాల్ చాంపియన్‌గా వర్సిటీని నిలిపిన విద్యార్థుల ప్రతిభ మరువలేనిదన్నారు. సౌత్‌జోన్ పోటీలలో విజయం సాధించిన బృందం నోయిడా అమిటీ వర్సిటీలో మార్చిలో జరిగే జాతీయ పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. అనంతరం చాంపియన్‌గా నిలచిన విద్యార్థులను, టీటీడీ ట్రైనర్ డాక్టర్ సాగర్‌ను వీసీ, రిజిస్ట్రార్ అభినందించారు. టీమ్ మేనేజ్‌మెంట్ మురళీధర్, కో–ఆర్డినేటర్ డాక్టర్ వివేక్, ప్రొఫెసర్లు చెంద్రాయుడు, ఊక రమేష్‌బాబు, ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ పాకనాటి హరికృష్ణ, డాక్టర్ రంజిత్ పాల్గొన్నారు.

కొత్త సీఎస్.. చెర్లోపల్లి విద్యార్థి


చెర్లోపల్లి హైస్కూల్

తిరుపతి రూరల్: రాష్ట్రానికి నూతన చీఫ్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన విజయానంద్ హైస్కూల్ విద్యాభ్యాసం తిరుపతి రూరల్ మండలం, చెర్లోపల్లి హైస్కూల్లోనే జరిగింది. విజయానంద్ తండ్రి పశుసంవర్థక శాఖలో పనిచేస్తుండేవారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన తిరుపతి రూరల్ మండలానికి వచ్చారు. ఈ నేపథ్యంలో నాడు 8, 9, 10 తరగతి తరగతులను చెర్లోపల్లి హైస్కూల్లో పూర్తిచేసుకున్నారు. తరగతిలో విజయానంద్ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించేవాడని నాటి స్నేహితులు గుర్తుచేసుకుంటున్నారు.

విద్యుత్ చార్జీల ప్రతిపాదనలపై ప్రజాభిప్రాయ సేకరణ


సంతోషరావు, సీఎండీ, ఎస్పీడీసీఎల్

తిరుపతి రూరల్: ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) 2025–26 ఆర్థిక సంవత్సరానికి సమర్పించిన ఆర్థిక ఆవశ్యకత, విద్యుత్ చార్జీల ప్రతిపాదనలపై ఈనెల 7, 8, 10 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణా మండలి (ఏపీఇఆర్‌సీ) బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎస్పీడీసీఎల్ సీఎండీ సంతోషరావు తెలిపారు. జనవరి 7, 8 తేదీల్లో విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లోనూ, 10వ తేదీన కర్నూలులోని రాష్ట్ర విద్యుత్ నియంత్రణా మండలి కార్యాలయంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. వినియోగదారులు, అభ్యంతరదారులు తమ సూచనలు, అభ్యంతరాలను వెల్లడించవచ్చని తెలిపారు.

స్విమ్స్‌లో అరుదైన శస్త్రచికిత్స


శస్త్రచికిత్స అనంతరం కోలుకున్న రోగిని పరామర్శిస్తున్న స్విమ్స్ డైరెక్టర్

తిరుపతి తుడా: చిత్తూరు జిల్లా ఎస్ఆర్ పురం మండలం, చిన్న తాయారు గ్రామానికి చెందిన వెల్లిగరం శ్యామల(44) శ్వాసకోస వ్యాధితో బాధపడుతూ డిసెంబర్ 10వ తేదీన స్విమ్స్‌లో అడ్మిషన్ పొందారు. రోగిని పరీక్షించిన వైద్యులు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నట్లు నిర్ధారించారు. యూరిన్ విసర్జనలో ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు కార్డియోజెనిక్ షాక్ విత్ అక్యూట్ రెనాల్ ఫెయిల్యూర్లో ఉన్నారని, గుండెకు సంబంధించిన రెండు కవాటాలు పూర్తిగా దెబ్బతిన్నాయని గుర్తించారు. దీంతో వైద్య బృందం బయోటిక్ రూట్ ఎన్ లార్జ్‌మెంట్ అనే మేజర్ పద్ధతి ద్వారా రోగికి శస్త్ర చికిత్స చేసి ప్రాణాలను కాపాడారు. ఈ సందర్భంగా అరుదైన శస్త్ర చికిత్స చేసిన వైద్య బృందాన్ని స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్వీ కుమార్ అభినందించారు. అనంతరం రోగిని ఆయన పరామర్శించారు.

96.91 శాతం పింఛన్ల పంపిణీ


చంద్రగిరి మండలంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న డీఆర్‌డీఏ పీడీ శోభనబాబు

తిరుపతి అర్బన్: జిల్లాలో ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లు మంగళవారం 96.91 శాతం పంపిణీ చేసినట్లు డీఆర్‌డీఏ పీడీ శోభనబాబు తెలిపారు. రాష్ట్రంలో తొలి రోజు అధిక శాతం పింఛన్లు పంపిణీ చేసిన జాబితాలో తిరుపతి జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచిందని చెప్పారు. తప్పిపోయిన వారికి గురువారం పింఛన్లు అందిస్తామని స్పష్టం చేశారు. కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ వడమాలపేట మండలంలోని అప్పలాయగుంట గ్రామంలో పింఛన్ల పంపిణీలో భాగస్వాములయ్యారు.

శ్రీవారి దర్శనానికి 6 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ తక్కువగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు ఖాళీగా ఉన్నాయి. సోమవారం అర్ధరాత్రి వరకు 68,298 మంది స్వామివారిని దర్శించుకోగా 16,544 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ. 4.10 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టోకెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టోకెట్లు లేని భక్తులకు 6 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టోకెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

నిర్మాణ పనులు వేగవంతం చేయండి


మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జేసీ శుభం బన్సల్

తిరుపతి అర్బన్: జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన కలెక్టరేట్ నుంచి జేసీ శుభం బన్సల్‌తో కలసి వర్చువల్ పద్ధతిలో అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేణిగుంట–నాయుడుపేట బైపాస్ రోడ్డు పనులు పూర్తి చేయడానికి ఎన్‌హెచ్ పరిధిలోని అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పెండింగ్‌లోని భూసేకరణ అంశాలను పూర్తి చేయాలని ఆర్డీవోలు రాఘవేంద్ర మీనా, రామమోహన్, కిరణ్మయి, భాను ప్రకాష్‌రెడ్డిని ఆదేశించారు. అలాగే కడప –రేణిగుంట, తిరుపతి–మదనపల్లి ఆరు లేన్ల పనులు, రేణిగుంట–చెన్నై నాలుగు లేన్ల పనులు, కృష్ణపట్నం పోర్ట్ సమీపంలో నాయుడుపేట - తూర్పు కనుపూరు ఆరు లేన్ల రహదారి వేగవంతంగా చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారుల జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వర్లు, నెల్లూరు ప్రాజెక్టు డైరెక్టర్ ఎంకే.చౌదరి, చెన్నైకి చెందిన రవీంద్రరావు, కలెక్టరేట్ విభాగంలోని టీడీ భాస్కర్ పాల్గొన్నారు.

అక్షరాలకు మీరే బ్రాండ్ అంబాసిడర్లు


శిక్షణ కార్యక్రమానికి హాజరైన ప్రధానోపాధ్యాయులు


ఏఎంఓ శివశంకర్‌ను సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయులు

రామచంద్రాపురం: మార్కెట్‌లో ప్రముఖ కంపెనీల ఉత్పత్తుల అమ్మకాలకు సినీనటులు, క్రికెటర్లు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరిస్తే.. అక్షరాలతో విద్యార్థుల భవితకు బాటలు వేసే హెచ్ఎంలు, టీచర్లే అసలు సిసలైన బ్రాండ్ అంబాసిడర్లు అని ఏఎంఓ శివశంకర్ అన్నారు. రామచంద్రాపురం మండలం, వెరిటాస్ సైనిక్ స్కూల్‌లో తిరుపతి, అన్నమయ్య, నెల్లూరు జిల్లాల హెచ్ఎంలకు ఆరు రోజులుగా నిర్వహిస్తున్న 6వ విడత లీడర్‌షిప్ శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. శిక్షణ పొందిన హెచ్ఎంలకు సర్టిఫికెట్లను అందజేశారు. పాటలు, గేయాలతో అలరించిన వివిధ జిల్లాల హెడ్మాస్టర్లను సన్మానించారు. అనంతరం ఏఎంఓ మాట్లాడు తూ ఇక్కడ శిక్షణ, వసతులపరంగా అన్నీ అత్యుత్తమంగా ఉన్నాయని కితాబిచ్చారన్నారు. కో–ఆర్డినేటర్ సారథి, ఎంఈఓ భాస్కర్, వెరిటాస్ డైరెక్టర్ సందీప్ పాల్గొన్నారు.

7 వరకు సామాజిక తనిఖీలు

తిరుపతి అర్బన్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 7వ తేదీ వరకు షెడ్యూల్డు కులాల కులగణనపై సామాజిక తనిఖీ నిర్వహించి, అభ్యంతరాలు స్వీకరిస్తామని కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. షెడ్యూల్డు కులాల కులగణన వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శించామని, దీనిపై వచ్చే అభ్యంతరాలను 11 వరకూ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని స్పష్టం చేశారు. అనంతరం కులగణన తుది వివరాలను ఈ నెల 17న సచివాలయాల్లో ప్రదర్శిస్తామని వెల్లడించారు.

ఉబ్బలమడుగులో మునిగి యువకుడి మృతి


డానియల్‌కింగ్ స్టాన్ (ఫైల్)

బుచ్చినాయుడుకండ్రిగ: విహార యాత్ర విషాదాన్ని నింపింది. మండలంలోని ఉబ్బలమడుగు జలపాతంలో నీట మునిగి యువకుడి మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం.. మండలంలోని ఉబ్బలమడుగు జలపాతానికి మంగళవారం మధ్యాహ్నం తిరువళ్లూరు జిల్లా, తిరుత్తూరుకు చెందిన డానియల్‌కింగ్‌స్టాన్ కారులో ఐదుగురు స్నేహితులతో కలసి విహారయాత్రకు వచ్చారు. డానియల్‌కింగ్‌స్టాన్ (21) స్నేహితులతో కలసి ఉబ్బలమడుగులోని ఎగువశీతలానికి వెళ్లి నీటిలోకి దూకేశాడు. ఆ తర్వాత బయటకు రాలేకపోయాడు. స్నేహితులు బుచ్చినాయుడుకండ్రిగలోని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మంగళవారం ఉదయం సీఐ తిమ్మయ్య, ఎస్ఐ విశ్వనాథనాయుడు, ఫైర్, అటవీశాఖ సిబ్బంది సహాయంతో నీటిలో గాలించగా, రాళ్ల మధ్యలో ఇరుక్కుని చనిపోయిన డానియల్‌కింగ్‌స్టాన్ శవాన్ని బయటకు తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తిమ్మయ్య, ఎస్ఐ విశ్వనాథనాయుడు తెలిపారు.

రూ.54 లక్షలు కొట్టేశారు

తిరుపతి రూరల్: పార్ట్‌టైం జాబ్ పేరుతో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ భార్యకు మస్కా కొట్టి రూ.54 లక్షలను సైబర్ నేరగాళ్లు కొట్టేసిన ఘటన తిరుపతి రూరల్ మండలం, శ్రీనివాసపురంలో చోటుచేసుకుంది. రూరల్ సీఐ చిన్న గోవిందు తెలిపిన వివరాల మేరకు.. తిరుపతి రూరల్ మండలం, శ్రీనివాసపురం పంచాయతీ, సరస్వతీ నగర్‌కు చెందిన సుజాత ఇంటి వద్ద జీవనం సాగిస్తూ ఉంటారు. ఆమె భర్త సింగపూర్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. డిసెంబర్ 14న సుజాతకు గుర్తుతెలియని వ్యక్తుల వాట్సాప్ నంబర్ నుంచి మెసేజ్ వచ్చింది. పార్ట్ టైం జాబ్ అవకాశం ఉందని, లింకు క్లిక్ చేసి రేటింగ్ ఇవ్వాలని తెలిపారు. నమ్మకంతో ఆమె టెలిగ్రామ్ గ్రూపులో చేరారు. వారిచ్చిన 13 బ్యాంకు ఖాతాలకు ఈనెల 14 నుంచి 24వ తేదీ వరకు మొత్తం రూ.54 లక్షలను పంపించారు. అదనంగా మరో రూ.30 లక్షలు డిమాండ్ చేయడంతో ఆమె మోసపోయినట్లు గుర్తించి తల్లిదండ్రులకు తెలిపారు. 1930 నంబర్‌కు సైబర్ ఫిర్యాదు చేశారు. దీంతో సైబర్ అకౌంట్ ని ఫ్రీజ్ చేయడంతో రూ.7 లక్షలు హోల్డ్ చేశారు. అనంతరం బాధితురాలు తిరుపతి రూరల్ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు సీఐ చిన్న గోవిందు తెలిపారు.

జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్

తిరుపతి అర్బన్: జాబ్‌మేళా పోస్టర్‌ను కలెక్టరేట్‌లో మంగళవారం కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ నెల 3వ తేదీ శుక్రవారం నారావారిపల్లిలోని టీటీడీ కల్యాణ మండపంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. పదో తరగతి, ఇంటర్, ఏదైనా డిగ్రీ, బీటెక్, ఐటీఐ, పీజీ చదువుకున్న వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువతీయువకులు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి లోకనాథంతోపాటు మురళీకృష్ణ, గణేష్, శ్రావణి, సురేష్ హాజరయ్యారు. అదనపు సమాచారం కోసం 9030527160, 9160912690, 9177508279 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్

TMB L65110TN1921PLC001908

తిరుపతి బ్రాంచ్ : డి.నం. 19-4-121-14D, STV నగర్, ఎయిర్ బైపాస్ రోడ్, తిరుపతి – 517 501.
ఫోన్ : 0877-2242383, సెల్ : 9177701978, ఇ-మెయిల్ : tirupathi@tmbank.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంకుకు తనఖాపెట్టిన / ఛార్జ్ చేయబడిన స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన / ఛార్జ్ చేసిన, **తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, తిరుపతి బ్రాంచ్** యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక / భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి, **తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, తిరుపతి బ్రాంచ్‌కు** చెల్లించాల్సిన **బకాయి మొత్తం 30.11.2024 నాటికి రూ. 2,98,10,244.46 (రెండు కోట్ల తొంభై ఎనిమిది లక్షల పది వేల రెండు వందల నలభై నాలుగు రూపాయల నలభై ఆరు పైసలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ, ఖర్చులను రాబట్టుకొనుట కొరకు "ఎక్కడ ఎలా ఉన్నది అలా", "ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికపై **05.02.2025**న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు/తనఖాదారు/గ్యారంటార్లు : **1) శ్రీ ఎం. వెంకటేశ్వరరావు, ప్రొ. M/s. లక్ష్మీ అల్యూమినియం ఇండస్ట్రీస్,** ప్లాట్ నం. S8భాగం, 296-1B, IDA, తిరుపతి నుండి శ్రీకాళహస్తి రోడ్, శ్రీకాళహస్తి పైపాస్, రాచగున్నేరి, తిరుపతి – 517 641, **2) శ్రీ ఎం. వెంకటేశ్వరరావు తండ్రి ఎం. వీరయ్య,** ఫ్లాట్ నం. 104, 1వ అంతస్తు, గ్రీన్ పార్క్ అపార్ట్‌మెంట్స్, బ్లాక్ నం. VI, నం. 14-306/305, డి.ఆర్. మహల్ రోడ్, తిరుపతి-517 501, **3) శ్రీమతి టి. సత్యవతి భర్త శ్రీ ఎం. వెంకటేశ్వరరావు,** ఫ్లాట్ నం. 104, 1వ అంతస్తు, గ్రీన్ పార్క్ అపార్ట్‌మెంట్స్, బ్లాక్ నం. VI, నం. 14-306/305, డి.ఆర్. మహల్ రోడ్, తిరుపతి-517 501 వారికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

రిజర్వు ధర రూ. 7,20,000/- (ఏడు లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే) మరియు బయానా రూ. 72,000/- (డెబ్బై రెండు వేల రూపాయలు మాత్రమే).

బయానా దాఖలు మరియు వేలం ప్రదేశం : తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, తిరుపతి బ్రాంచ్, డి.నం. 19-4-121-14D, STV నగర్, ఎయిర్ బైపాస్ రోడ్, తిరుపతి – 517 501.

వేలం అమ్మకం తేదీ మరియు సమయం	05.02.2025న మ. 3.00 గం.కు.
అప్‌సెట్ ధర	రూ. 7,20,000/- (ఏడు లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి వివరణ : శ్రీ ఎం. వెంకటేశ్వరరావు తండ్రి శ్రీ వీరయ్య పేరున ఉన్న, తిరుపతి జిల్లా – 517640, తొట్టంబేడు మండలం, తొట్టంబేడు మజరా, గనంభపురం (వడ్డి కండ్రిగ) గ్రామం, ప్లాట్ నం. 72, ఎస్.నం. 154 వద్ద గల 16.66 అంకణాలు లేదా 133.33 చ.గజాలు విస్తీర్ణం గల నివాస ఖాళీ భూమి. **ఆస్తి సరిహద్దులు : తూర్పు :** ప్లాట్ నం. 73 సైట్, **దక్షిణం :** 20 అడుగుల వెడల్పు రోడ్, **పశ్చిమం :** 20 అడుగుల వెడల్పు రోడ్, **ఉత్తరం :** ప్లాట్ నం. 101 సైట్.

గమనిక: సెక్యూర్డ్ క్రెడిటార్ చట్టం ప్రకారం 30 రోజుల సమయం ఇస్తూ ఆస్తిని విడిపించుకొనుట కొరకు రుణగ్రహీతలు మరియు గ్యారంటార్లకు SARFAESI చట్టం క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్‌లోని రూల్ 8(6) క్రింద ఇప్పటికే అమ్మకం ప్రకటన జారీ చేశారు. కానీ మీరు బకాయి మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనారు.

ప్రదేశం : తిరుపతి
తేది : 30.12.2024

సం/- అధీకృత అధికారి
తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్ (తిరుపతి బ్రాంచ్ తరఫున)

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, 54-20-1B/3F/U6, 3వ అంతస్తు, [illegible] మెడపీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, విజయవాడ-520008, ఎన్.టి.ఆర్.జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

(Rule 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, విజయవాడ** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత/హామీదారులు: శ్రీమతి మామిండాల రమాదేవి,** భర్త : దేవరాజులు పల్లాటి, డోర్ నెం.19-4-395/ఏ1, హాతీరామ్‌జీ కాలనీ, బైరాగిపట్టెడ, తిరుపతి – 517501. **శ్రీ దేవరాజులు పల్లాటి,** తండ్రి : పి. నాగయ్య, డోర్ నెం.19-4-395/ఏ1, హాతీరామ్‌జీ కాలనీ, బైరాగిపట్టెడ, తిరుపతి – 517501. **శ్రీమతి మామిండాల రమాదేవి,** భర్త : దేవరాజులు పల్లాటి, ఫ్లాట్ నెం.502, 5వ అంతస్తు, డి.నెం.10-103, సాయి రేఖ సదన్ అపార్ట్‌మెంట్, తనపల్లి రోడ్డు, రఘునాథ రిసార్ట్స్, రామానాయుడు కళ్యాణ మండపం దగ్గర, తిరుపతి – 517503. **శ్రీ దేవరాజులు పల్లాటి,** తండ్రి : పి. నాగయ్య, ఫ్లాట్ నెం.502, 5వ అంతస్తు, డి.నెం.10-103, సాయి రేఖ సదన్ అపార్ట్‌మెంట్, తనపల్లి రోడ్డు, రఘునాథ రిసార్ట్స్, రామానాయుడు కళ్యాణ మండపం దగ్గర, తిరుపతి – 517503. **(A/c Numbers : 39809594939 (HOME LOAN)** వారు **తేది.14-10-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.30,78,167/-** (అక్షరాల ముప్పై లక్షల డెబ్బై ఎనిమిది వేల నూట అరవై ఏడు రూపాయలు మాత్రమే) + **తేది.15.10.2024** నుండి ఒప్పంద రేటు ప్రకారం **తదుపరి వడ్డీ మరియు ఖర్చులు మొదలగునవి నోటీసు తేది నుండి 60 రోజులలోగా** చెల్లించవలసినదిగా **తేది.14-10-2024**న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 4కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.26-12-2024**న **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.14-10-2024** నాటికి చెల్లించవలసిన **రూ.30,78,167/-** (అక్షరాల ముప్పై లక్షల డెబ్బై ఎనిమిది వేల నూట అరవై ఏడు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు, సంభవనీయ ఖర్చులు, ఛార్జీలు, మొదలగునవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకునుటపై శ్రద్ధ వహించవలెను.

తనఖాలో గల స్థిరాస్తి షెడ్యూలు

షెడ్యూల్-"ఏ": చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, తిరుపతి, తిరుపతి రూరల్ సబ్ డిస్ట్రిక్ట్, తిరుపతి రూరల్ మండలం, అవిలాల గ్రామ పంచాయితీ, నెం.49, అవిలాల గ్రామ ఖాతాలో, 9వ వార్డు, ఓపేరు రెసిడెన్షియల్ ఏరియా, సర్వే నెం.358/9 లోని TUDA vide D. Dis LP No. 18/G2/2003, dated 10.03.2003 ప్రకారం ఆమోదం పొందిన ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** కాటేజ్ నెం.9, **పడమర :** భూపతిరాజు వెంకట రామకృష్ణంరాజు గారికి చెందిన భూమి, **ఉత్తరం :** దాసరి నారాయణరావు గారు విక్రయిస్తున్న ఆస్తి, **దక్షిణం :** 40 అడుగుల వెడల్పు రోడ్డు. **ఈ హద్దులలోని స్థలం కొలతలు :** తూర్పు నుండి పడమర రెండు వైపులా 120 అడుగులు లేదా 36.576 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం రెండు వైపులా 97 అడుగులు లేదా 29.56 మీటర్లు., **మొత్తం విస్తీర్ణం కలిపి 11,640 చ॥అడుగులు లేదా 1293.33 చ॥గజాల స్థలం మాత్రమే.**
షెడ్యూలు-బి: పైన తెలిపిన మొత్తం విస్తీర్ణంలో ఎ-షెడ్యూలు ఆస్తిలో భాగమైన 1293.33 చ॥గజాల స్థలం, దీనిలో దామాషా అవిభాజ్యపు వాటాకు సమానమైన 48 చ॥గజాల స్థలం మాత్రమే.
షెడ్యూలు-సి : పైన తెలిపిన 'ఏ' షెడ్యూలు ఆవరణలో నిర్మించిన "సాయి రేఖ సదన్" అపార్ట్‌మెంట్ అను పేరు గల భవనం ఐదవ అంతస్తు నందు 1126 చ॥అడుగులు (కామన్ ఏరియాతో సహా) విస్తీర్ణంతో గల ఫ్లాట్ నెం.502 యొక్క భాగం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** వరండా మరియు ప్రవేశం, **దక్షిణం :** ఓపెన్ టు స్కై. **(డాక్యుమెంట్ నెం.3108/2020, తేది.16.09.2020** ప్రకారం **శ్రీమతి మామిండాల రమాదేవి, భర్త : పల్లాటి దేవరాజులు** గారి పేరున కలదు).

తేది : 26-12-2024
ప్రదేశం : తిరుపతి

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, విజయవాడ

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR
■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry. 9381287629

Real Estate
■ 3BHK Luxury Apartments can be developed & built near Tirupati. Land Owners with Min.300 Ankanams & Tuda Approval Contact: 8500960577

PLOTS FOR SALE
■ 6 లక్షలకే తిరుపతి IISER అనుకొని ఫైనల్ అప్రూవ్ ప్లాట్లు అన్ని వసతులతో తక్కువ ధరకే డైరెక్ట్ ఓనర్, స్పాట్ రిజిస్ట్రేషన్, 9502774175, 7416211984.

BUSINESS SERVICE

BUSINESS OFFER
■ మీరు లాభదాయకమైన వ్యాపారాన్ని ప్రారంభించండి, లేడీస్ శానిటరీ ప్యాడ్, బేబి డైపర్ మెషిన్, ప్లాస్టిక్ ఔట్సోర్స్ స్థాపించండి, బైబ్యాక్ అగ్రిమెంట్‌తో (ప్రభుత్వంచే ఆమోదించబడినది) సంప్ర॥ 8376001873, 9643010487, 8376089771, 011-25920179

PERSONAL CARE

CHANGE OF NAME
■ I, Mr.Ragineni Venkatesh (Old Name) S/o Rangineni Janardhan Naidu, R/o D.No.1-24/5, Srinivasapuram, Padmavathipuram, Near Saibaba Temple, Tiruchanoor, Tirupati Rural, Tirupati Dist, A.P Declare that I have changed my name as Rangineni Venkatesh (NewName) My Passport Number Y6242301.

Wanted
■ తిరుపతిలో ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు దోస మాస్టర్ (24,000+రూం+భోజనం), గ్రైండింగ్ కొరకు (15K+రూం+భో.), టిఫిన్స్ మాస్టర్(24K +రూం+భో.) కావలెను. 8309558796.
■ Job Opportunity at Gurappa Parameswara Electrical and Civil Works. Location: Tirupati, A.P We are hiring for the following positions: 1. Accounts Executive: Proficient in Tally, GST, and Financial Management. 2. Procurement Executive: Skilled in vendor management & procurement coordination. 3. System Administrator: Knowledge of typing, MS Office, and basic Computer Skills. Eligibility: Any Degree, Age: 25-35 years, open to Male and Female Candidates. Send resumes to gpelectricalconstructions@gmail.com or ✆ 8123459658.
■ **Universal** కంపెనీకి వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. జీతం : 15,000 నుండి 20,000 వరకు సంపాదించుకోండి. అడ్రస్ వాట్సాప్ చేయండి. సెల్ : 95027 12418.
■ రియల్ ఎస్టేట్ Co. HYD, కోకాపేట్, శంకరపల్లిలో విల్లాస్/ప్లాట్స్ సేల్స్‌కై మార్కెటింగ్ Exe.జీ+కమీషన్+ఇన్సెంటివ్+రూం+భో ఫ్రీ. Age : 30, నె. లక్ష రూ. ఫ్రెష్/Exp. 7416396781

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని ప్రతిభంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిం చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు, పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ. 90/-
ప్రతి ప్రకటనపై G.S.T 5% అదనం
Contact 9705444178 9951602970